www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -127 మంగళవారం5 ఆగస్టు 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545



# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం

అసెంబ్లీలో చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన



హైదరాబాద**ఆగస్టు4ప్రజావినికిడి,**కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలనుమిగతాది 2లో...



# మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక

వాషింగ్టన్**ఆగస్టు4ప్రజావినికిడి**మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు విక్రయించి భారత్ లాభం గడిస్తోందంటూ ఆక్షేపించారు. భారత్ పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేయడం వల్ల రష్యాకు భారీగా ఆర్థిక వనరులు చేకూరుతున్నాయని, అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. 'రష్యాతో యుద్ధం వల్ల ఉక్రెయిన్‌లో ఎంత మంది ప్రాణాలు కోల్పోతున్నారో వాళ్లకు అవసరం లేదు. అందుకే భారత్‌పై సుంకాలను మరింత పెంచబోతున్నామని ట్రంప్ పేర్కొన్నారు.

## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు

047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ

లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్




# కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి

కొందరిని అరెస్ట్ చేసిన భయపడేది లేదు

కాళేశ్వరం కాంగ్రెస్ కమిషన్

పార్టీ శ్రేణులకు కెసిఆర్ పిలుపు

గజ్వేల్**ఆగస్టు4ప్రజావినికిడి**కొంత మంది బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. భయపడ వద్దని వారికి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదన్నవాడు అజ్ఞాని అని ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాళేశ్వరంపై కేబినెట్‌లో ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దామని పార్టీ నేతలతో మాజీ సీఎం కేసీఆర్ పేర్కొన్నారుమిగతాది 2లో...



## ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు




## ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్



ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత: సీఎం చంద్రబాబు

రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష

2029 నాటికి తలసరి ఆదాయం రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యం

ప్రతి ప్రభుత్వ శాఖకు పనితీరును కొలిచే ఇండికేటర్లు తప్పనిసరి

ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారానే జీఎస్డీపీ వృద్ధి సాధ్యం

**ఆగస్టు4ప్రజావినికిడి**

పీపుల్ (ప్రజలు), విజన్ (దార్శనికత), నేచర్ (ప్రకృతి), టెక్నాలజీ (సాంకేతికత)... అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. మిగతాది 2లో...

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్

అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక




## కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం

పంటలను నాశనం చేస్తున్న ఏనుగులను తరిమికొట్టిన కుంకీలు

సరిహద్దు రైతులకు ఇది పెద్ద భరోసా అన్న పవన్ కల్యాణ్

తదుపరి ఆపరేషన్ పుంగనూరులో చేపట్టేందుకు ఏర్పాట్లు




## జార్ఖండ్ మాజీ సిఎం శిబూ సోరెన్ కన్నుమూత

ఢిల్లీలోని గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

దీర్ఘకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సోరెన్

తండ్రి మరణాన్ని ధ్రువీకరించిన కుమారుడు, సీఎం హేమంత్ సోరెన్

జార్ఖండ్ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన గిరిజన నేత



జార్ఖండ్ రాజకీయాల్లో ఓ శకం ముగిసింది. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) వ్యవస్థాపకుడు శిబు సోరెన్ (81) సోమవారం ఉదయం కన్నుమూశారు. దీర్ఘకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మిగతాది 2లో...

# కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం: పవన్ కల్యాణ్

**అమరావతిఆగస్టు4ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న ఏనుగుల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా చేపట్టిన 'ఆపరేషన్ కుంకీ' విజయవంతమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం మొగిలి ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి ఏనుగుల గుంపును.. శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు విజయవంతంగా అడవిలోకి తరిమికొట్టాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్ సఫలం కావడంతో సరిహద్దు ప్రాంతాల రైతులకు భరోసా లభించినట్లయిందని పేర్కొన్నారు. “గత 15 రోజులుగా మొగిలి ప్రాంతంలోని మామిడి తోటలపై అడవి ఏనుగుల గుంపు దాడులు చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు 'ఆపరేషన్ కుంకీ'కి శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈ ఆపరేషన్‌ను కొనసాగించారు. ఇందులో భాగంగా కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన కృష్ణ, జయంత్, వినాయక అనే మూడు కుంకీ ఏనుగులను రంగంలోకి దించారు. ఈ కుంకీలు అడవి ఏనుగుల గుంపును ధైర్యంగా ఎదుర్కొని, తిరిగి అటవీ ప్రాంతంలోకి వెళ్లేలా దారి మళ్లించాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 'కృష్ణ' అనే కుంకీ చాలా చురుగ్గా వ్యవహరించి ఆపరేషన్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు.మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారికి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖంద్రే గారికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు” అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్ **ఆగస్టు4ప్రజావినికిడి:**కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు.మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 -ప వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 -ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ-మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 -ప వర్షం కురిసినట్లు- వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ- ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి.

# జార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ కన్నుమూత

(మొదటి పేజి తరువాయి)
నెల రోజుల క్రితం స్ట్రోక్‌కు గురైనప్పటి నుంచి ఆయన లైఫ్ సపోర్ట్‌పైనే ఉన్నారు. తన తండ్రి మరణవార్తను ఆయన కుమారుడు, ప్రస్తుత జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ సోషల్ మీడియా ద్వారా ధ్రువీకరించారు. “గౌరవనీయులైన దిశోమ్ గురు మనందరినీ విడిచి వెళ్లిపోయారు. ఈ రోజు నేను ఒంటరినైపోయాను...” అని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.ప్రజలు “గురూజీ” అని, “దిశోమ్ గురు” అని ప్రేమగా పిలుచుకునే శిబు సోరెన్, జార్ఖండ్ రాష్ట్ర రాజకీయాలపై చెరగని ముద్ర వేశారు. ఆయన మూడుసార్లు సీఎంగా, ఎనిమిదిసార్లు లోక్‌సభ సభ్యుడిగా, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగానూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. గిరిజన హక్కుల కోసం, ఝార?ండ్ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన సాగించిన పోరాటం చారిత్రాత్మకమైనది. ఈ కారణంగానే ఆయనను “ఆధునిక ఝార?ండ్ పితామహుడు”గా గౌరవిస్తారు. 1944లో నేటి ఝార?ండ్‌లోని నేమ్రా గ్రామంలో శిబు సోరెన్ జన్మించారు. ఆయన తండ్రి, ఓ పాఠశాల ఉపాధ్యాయుడు. వడ్డీ వ్యాపారుల చేతిలో హత్యకు గురయ్యారు. ఈ ఘటన ఆయన జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల 10వ తరగతితోనే చదువు ఆపేసిన సోరెన్, 18 ఏళ్ల వయసులోనే గిరిజన యువతను సమీకరించేందుకు “సంథాల్ నవయువక్ సంఘ్”ను స్థాపించారు. ఇదే ఆ తర్వాత ఝార?ండ్ ముక్తి మోర్చా ఆవిర్భావానికి పునాది వేసింది. ఆయన అంత్యక్రియలకు సంబంధించిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలి

(మొదటి పేజి తరువాయి)
. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న కేబినెట్ సమావేశంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కమిషన్ నివేదికను పవర్ పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేశారు. అదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో పార్టీ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ఊహించినదేనని స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలను నిర్మించారు. అయితే 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటైంది. అనంతరం ఈ ప్రాజెక్ట్‌లో చోటు- చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దాదాపు 15 నెలలపాటు ఈ కమిషన్ విచారణ జరిపింది. చివరకు జులై 31వ తేదీన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన నివేదికను నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేసింది. ఆగస్టు 1వ తేదీన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఈ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఈ నివేదికపై ముగ్గురు అధికారులతో ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- ఆదివారం సమావేశమై.. చర్చించింది. ఈ కమిటీ- అందించిన నివేదికపై తెలంగాణ సచివాలయంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీ-లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అదీకాక లక్షల కోట్ల రూపాయిలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసింది. ఇంకా చెప్పాలంటే.. ఈ ప్రాజెక్ట్‌కు కర్మ, కర్త, క్రియ అంతా కేసీఆర్ అని చెప్పకనే చెప్పింది. ఇదిఆవుంటే కేసీఆర్ యాగం చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

## లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్ **ఆగస్టు4ప్రజావినికిడి**లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత




అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నొవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజి తరువాయి)



అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు.
ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్

(మొదటి పేజి తరువాయి)
సోమవారం సచివాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ), కీలక పనితీరు సూచికలపై (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ప్రణాళికా శాఖ సహా పలువురు ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.
ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, “ప్రజలనే కేంద్రంగా చేసుకొని, భవిష్యత్ విజన్‌తో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. పర్యావరణానికి హాని కలగకుండా, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాలన సాగించాలి. ఈ నాలుగు సూత్రాలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి” అని పేర్కొన్నారు.

**ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్**

రానున్న ఆగస్టు 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు టెక్నాలజీని గరిష్ఠంగా వాడుకోవాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ. 3,47,871గా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రతి శాఖకు పనితీరు ఇండికేటర్లు**

ప్రతి ప్రభుత్వ విభాగం తమ పనితీరును కొలిచేందుకు నిర్దిష్ట ఇండికేటర్లను ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నీతి ఆయోగ్ తరహాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం అన్ని శాఖలను ముందుకు నడిపించాలన్నారు. “రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించగలం. వ్యవసాయం, మైనింగ్ వంటి రంగాల్లో ఉత్పత్తులకు విలువ జోడింపుపై (వాల్యూ ఎడిషన్) దృష్టి సారించాలి” అని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్లు, ఆక్వా ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల జీవీఏ వస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**మనకు మనమే తెలివైన వాళ్లమని అనుకుంటే ఎలా?**

“కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి” అని సీఎం చంద్రబాబు సూచించారు.
కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వారి ఆర్థిక, ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని, ప్రభుత్వ పథకాలతో పాటు వారి ఆదాయం పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించం

## కేవలం బిసిలకే 42శాతం రిజర్వేషన్లు

### తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్,**ఆగస్టు4ప్రజావినికిడి** కవలం బీసీలకే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే భాజపా పూర్తి మద్దతిస్తుందని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో ముస్లిం రిజర్వేషన్లను అంగీకరించబోమని అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దిల్లీలో కాంగ్రెస్ ధర్నాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో చేసినట్లే దిల్లీకి వెళ్లి నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టినప్పుడు ముస్లింలకు 10శాతం ఇస్తామని చెప్పలేదు. బీసీలకే 42 శాతం అమలు చేస్తామంటే పూర్తి మద్దతిస్తాం. ముస్లింలకు 10 శాతం ఇస్తే.. 10 శాతం బీసీలకు అన్యాయం జరుగుతుంది. రిజర్వేషన్లను భాజపా అడ్డుకుంటోందని ప్రచారం చేస్తోన్న కాంగ్రెస్‌ను బీసీలు నమ్మరని అన్నారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు ఇచ్చే కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఉద్దేశం లేదని రామచందర్‌రావు అన్నారు. ముస్లింలకు 10 శాతం ఇస్తే, పదిశాతం బిసిలకు అన్యాయం జరుగుతుందని ఆవేదనను వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పాత రిజర్వేషన్లే కొనసాగించాలనేది ఉద్దేశం అని రామచందర్ రావు పేర్కొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
మంగళవారం5 ఆగస్టు 2025

# ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన కాట శ్రీనివాస్ గౌడ్




**ప్రజావినికిడి,(పటాన్చెరు):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ ఈ నెల ఆగస్టు 7, 2025 న గోవాలోని శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఓబీసీల హక్కుల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు అవగాహన కలిగించే వేదికలుగా నిలుస్తాయన్నారు.

# మన్నేవారి జలాల్‌పూర్ గ్రామంలో శ్రావణమాస బోనాల వేడుకలో పాల్గొన్న కాట సుధా





**ప్రజావినికిడి,(సంగారెడ్డి):**శ్రావణ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని, సంగారెడ్డి జిల్లా వెల్దుర్తి మండలంలోని మన్నేవారి జలాల్‌పూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ మహాకాళి దేవస్థానంలో నిర్వహించిన బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బోనాలు తెలంగాణ జాతి ఆత్మను ప్రతిబింబించే పండుగని,ఇటువంటి ఉత్సవాలు భక్తి, భద్రత, భ్రాతృభావాలను పెంపొందిస్తాయి అని అన్నారు.

# వీరశైవ లింగాయత్ కమిటీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన 18వ మహా పాదయాత్రలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్





**ప్రజావినికిడి,(పటాన్చెరు):**శ్రావణ మాసం పురస్కరించుకొని, పటాన్‌చెరు పట్టణంలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు వీరశైవ లింగాయత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది.ఈ పాదయాత్రలో భాగంగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ వద్ద పాదయాత్ర బృందాన్ని ఆత్మీయంగా కలిసి, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాదయాత్రలో పాల్గొన్నారు.భక్తి, ఆధ్యాత్మికత సమాజ సేవకు మార్గదర్శకంగా నిలిచే ఈ పాదయాత్రలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# తెల్లాపూర్‌లో శ్రీ నల్ల పోచమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న కాట సుధా



**ప్రజా వినికిడి,(సంగారెడ్డి):**
తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక అతిథిగా హాజరై,అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామానికి శాంతి,సమృద్ధి చేకూరాలని ప్రార్ధిస్తూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయి అని అన్నారు.

# శ్రీ శ్రీ నల్లపోచమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్



**ప్రజా వినికిడి,(సంగారెడ్డి):**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని, అనంతరం ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరైన రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నాగేష్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమిరెడ్డి,మాజీ కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన దినపత్రికల ను ఎంప్యానల్ మెంట్ చేయండి..

## ➤అడ్వర్టైజ్మెంట్ ప్రకటనల బిల్లులు అందేలా చూడండి..

### ➤సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కు వివిధ పత్రికల సంపాదకులు కమిషనర్ కు వినతి పత్రం అందజేత..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్,మ్యాగజైన్స్ ల సమస్యలు పరిష్కరించాలని జెఏసి ఆధ్వర్యంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కు సోమవారం వినతి పత్రం అందజేయడం జరిగింది.రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా గుర్తింపు పొందిన పత్రికలకు జారీ చేసిన అడ్వర్టైజ్మెంట్ ప్రకటనలకు సంబంధించిన బిల్లులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు చెల్లించలేదు త్వరగా బిల్లులు చెల్లించే విధంగా చూడాలని,అర్హత కలిగిన దిన పత్రికల ఎంప్యానల్ మెంట్ చేసి మ్యాగజైన్లకు ప్రతినెల అడ్వర్టైజ్మెంట్ జారీ చేయాలని కమిషనర్ ను కోరడం జరిగిందని వివిధ దినపత్రికల సంపాదకులు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ తప్పకుండా ప్రభుత్వం దృష్టికి మీసమస్యలను తీసుకెళ్లి పరిష్కారిస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు,పత్రికల సంపాదకులు మొహమ్మద్ నజీమ్,రమావత్ ధర్మానాయక్,మారే పల్లి అశోక్,ఏలే పురుషోత్తం,అంజి రెడ్డి,పగడాల దేవయ్య,నల్ల యాదయ్య,బాణాల శ్రవణాచారి తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులు సరే.. కూల్చివేతలు ఎప్పుడు?

## డిప్యూటీ కమిషనర్ జగన్ నిర్లక్ష్యంతో భారీగా అవినీతి అక్రమాలు..

## కాప్రాలో ఆగని అక్రమ షెడ్ల నిర్మాణాలు..

## టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై నిత్యం విమర్శలు..





**ప్రజావినికిడి,(కాప్రా):**
కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ షెడ్ల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాలపై స్థానికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నా,పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితమవుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం స్పందించడం లేదని ప్రజలు,ప్రజా సంఘాలు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం అక్రమార్కులకు వరంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.గత కొద్ది కాలంగా కాప్రా సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండానే అక్రమంగా షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటిలో కొన్ని వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తుండగా, మరికొన్ని నివాస ప్రాంతాల్లో అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమవుతున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం “నోటీసులు ఇచ్చాం” అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాప్రా కందిగూడ నుంచి యాప్రాల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే యథేచ్ఛగా బారీ షెడ్డు నిర్మాణం కొనసాగుతోంది.ఇక్కడి షెడ్డుపై అధికారులు తగిన చర్యలు తీసుకోవలంటూ ఫిర్యాదు వస్తోన్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంలో అంతర్యమేమిటోనని పలువురు ప్రశ్నిస్తున్నారు. జనవాసాల మధ్య కమర్షియల్ వ్యవహారాలు నడుస్తున్నా కాలనీ నుంచి ఎన్ఓసీ లేకుండానే షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు తమ “వింత లీలలతో” ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లను తక్షణమే తొలగించాలని,అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# సచివాలయ నగర్ పరిధిలోని సీనియర్ సిటిజన్ ఫోరం కమిటీ అభివృద్ధికి కృషి చేస్తాం..





## కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం నూతన కమిటీ ఏర్పరచుకున్న సందర్భంగా సోమవారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి సీనియర్ సిటిజన్ సభ్యులకు సంబంధించిన సమస్యలను సంక్షేమ సంఘ భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు కార్పొరేటర్ ని కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే సంక్షేమ సంఘం భవనం నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని సీనియర్ సిటిజన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు బసవయ్య, ప్రధాన కార్యదర్శి నరసరాజు,ట్రెజరర్ శివాజీ,ఆర్గనైజింగ్ సెక్రటరీ మూర్తి, జాయింట్ సెక్రెటరీ ధనుంజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, సత్యనారాయణ,కృష్ణ, చంద్రశేఖర్,కాలనీ మాజీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూర్మారావు,మాజీ కాలనీ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కావేలి గూడ చౌరస్తాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



**ప్రజావినికిడి,(శంషాబాద్):**మండలం కవెలిగూడ గ్రామ చౌరస్తా నుండి వెంకటాపూర్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత పిలిస్తే పలికే నాయకులు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొని మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ తో కలిసి వారి చేతుల మీదుగా పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రభు సాగర్, మాజీ సర్పంచ్లు యాదగిరి రెడ్డి,రమేష్ యాదవ్,చిలకమర్రి మహేందర్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ సందనవెల్లి శ్రీనివాస్,బోద్దం శ్రీశైలం యాదవ్,నీరటి శేఖర్ అశోక్ కవేలిగూడ గ్రామ ప్రజలు రఫీక్,చిన్న సత్తయ్య,బాబురావు బురాన్,రమేష్,శ్రీశైలం యాదవ్ జంగయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# జిహెచ్ఎంసి పారిశుద్ధ్య సిబ్బందికి వ్యక్తిగత రక్షణ.. పరికరాల కిట్ పీపీఈ కిట్ల పంపిణీ - కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సోమవారంరోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి శానిటేషన్ డిపార్ట్మెంట్ పారిశుద్ధ్య సిబ్బందికి ప్రభుత్వం అందిస్తున్న పీపీఈ కిట్లను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం పనిచేస్తున్న సిబ్బందికి వారి ఆరోగ్యం కూడా కాపాడుకునేందుకు ఈ రక్షణ కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటేషన్ విభాగం డి ఈ నీలిమ, ఎస్-ఎస్ అజీముద్దీన్, జవాన్ యాదయ్య, పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమ్ నాథ్, డివిజన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్,శ్రీ శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్రంజన్, బృందావన్ మెడోస్ కాలనీ అధ్యక్షులు శశికాంత్, సౌభాగ్యనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందకిషోర్, నాయకులు నాగేష్, జిహెచ్ఎంసి ఎస్ ఎఫ్ ఎ బాలకృష్ణ, పురుషోత్తం, గోవర్ధన్ రెడ్డి,మై రాజ్, ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నాగోల్ డివిజన్ పలు కాలనీలో సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్



**ప్రజావినికిడి,(నాగోల్):**సోమవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ రోడ్డు నెంబర్ 5/1Aలో 15 లక్షల వ్యయం అదేవిధంగా సాయి సుప్రభాత్ కాలనీ 18 లక్షలు మొత్తం 34 లక్షల వ్యయంతో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ వారితోపాటు ఇంద్రప్రస్థ కాలనీ జనరల్ సెక్రెటరీ కె.హరిబాబు,కాలనీ కమిటీ సభ్యులు బి. వరకుమర్. ఎల్లింగస్వామి, కృష్ణారెడ్డి,ప్రేమ్ బాబు, మునెందర్,బీజేవైఎం నాయకులు ఎన్.తరల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కాలనీలకు మంచినీరు సరఫరా కావాలి

## మిషన్ భగీరథ,మున్సిపల్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమీక్ష



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలకు ఆయా ప్రాంతాలకు మిషన్ భగీరథ నీరు అందే విధంగా చొరవ చూపాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సునీత రెడ్డి అధ్యక్షతన మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి మున్సిపల్ సిబ్బంది మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల అనేక కాలనీలలో తను పర్యటించిన సందర్భంగా మహిళలు స్థానికులు పెద్ద ఎత్తున మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పట్ల కొన్ని సమస్యలు తన దృష్టికి తెచ్చారని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది చొరవ చూపాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. సమస్యలు చిన్నవిగా ఉన్నప్పుడే వాటిని గుర్తించి పరిష్కరిస్తే ఎలాంటి ఇబ్బందులు ఏర్పడవని ఆయన సూచించారు. ఆయా కాలనీలకు మంచినీటి సరఫరా అందించే విషయంలో అధికారులు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకూడదని అన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి..

**ప్రజావినికిడి,(రంగా రెడ్డి):** రంగారెడ్డి జిల్లాఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్మెట్ మండలం అనాజిపూర్ గుంతపల్లి మజీద్పూర్ గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారుఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ,80 లక్షల నిధులతో సిసి రోడ్లు కమ్యూనిటీ హాల్ భవనాలు చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ప్రజా ప్రభుత్వంలో దశలవారిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, గడ్డి అన్నారం



మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,నాయకులు మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్,బాట సింగారం ఫ్రూట్ మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కరాచారి కాంటేకర్ రమేష్ నీటి సంఘం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ బిసి రాష్ట్ర కన్వీనర్,మేడిపల్లి వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కక్కర్ల జంగయ్య సీనియర్ నాయకులు. చెరుకు శ్రీధర్ గౌడ్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కాంటేకర్ భాస్కర్ మండల వైస్ ప్రెసిడెంట్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పలు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వీర భద్రీయ (వీరముష్టి) కేంద్ర సంఘం..

## జగిత్యాల జిల్లా అనుబంధ సంఘాలకూ అనుబంధ పత్రం జారి





**ప్రజావినికిడి, (జగిత్యాల):** తెలంగాణ రాష్ట్ర వీరభద్రీయ (వీరముష్టి) కేంద్ర సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కమిటీకి అనుబంధంగా తారకరామానగర్ (జగిత్యాల పట్టణం), ధర్మపురి,రాయికల్, పూడూర్,మెట్ పల్లి, కోరుట్ల,కతాలాపూర్, అల్లంపల్లి సంఘాలకు అధికారికంగా అనుబంధ పత్రాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అధ్యక్షులు అరెల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీకి అనుబంధ సంఘాలకు కేంద్ర సంఘం అధ్యక్షులు చెవ్వ కొండయ్య, కార్యనిర్వాహ అధ్యక్షులు కె.బిక్షపతి, ప్రధాన కార్యదర్శి చెవ్వ శ్రీనివాస్ (దుబాయ్) ఆయా సంఘాలకు అనుబంధ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కేంద్ర సంఘం మాజీ అధ్యక్షులు కాటపల్లి వీరాస్వామి, ఉపాధ్యక్షులు కడెం నర్సింగరావు,చెవ్వ చిన్నఅంతయ్య, ఆగుళ్ల శ్రీశైలం, సీనియర్ సభ్యులు కాటపల్లి ఎల్లయ్య (హెచ్ఏఎల్), కోశాధికారి కాటపల్లి రవికుమార్,జాతీయ కోశాధికారి కాటపల్లి గండిస్వామి, కార్యదర్శులు గట్టు నర్సింహా,ఆగుళ్ల శంకర్,అధికార ప్రతినిధులు కాటపల్లి అశోక్,కడెం బాలు మహేందర్,సహ కార్యదర్శులు కడెం రాజు,మిట్టపల్లి వీరేశం,కడారి వీరేశం, కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహ అధ్యక్షులు మిట్టపల్లి సాయికుమార్, ఫలకనుమా (రాజన్న) సంఘ ప్రధాన కార్యదర్శి,ఆగుళ్ల శ్రీనివాస్ (ఏఎఫ్‌సీ), సంగారెడ్డి అధ్యక్షులు ఆగుళ్ల మల్లేష్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఆగుళ్ల రాజేశం, వనస్థలిపురం కోశాధికారి కాటపల్లి మహేందర్ (మలేషియా),భరత్ నగర్ కోశాధికారి చెవ్వ జగదీష్ వివిధ జిల్లాల ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా జిల్లాలో సంఘాన్ని బలపర్చే దిశగా కీలకమైన ముందడుగు వేయబడింది. కొత్తగా ఏర్పడిన సంఘాలకు కేంద్ర సంఘం నుంచి మార్గదర్శనం అందించబడుతుంది.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం షాద్‌నగర్ లో డ్రగ్స్ ఫ్రీ" ఉద్యమానికి విశేష స్పందన

## కార్యక్రమంలో పాల్గొన్న:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..




**ప్రజావినికిడి,(షాద్ నగర్)**షాద్‌నగర్‌లో యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ షాద్‌నగర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. విజయ కార్డియాక్ ఆసుపత్రి అధినేత డాక్టర్ చందూలాల్ రాథోడ్ సహకారంతో, ఈడెన్ ప్లాజాలో 1500 మంది విద్యార్థుల సాక్షిగా భారీగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,డ్రగ్స్ వ్యసనానికి రాజకీయ నాయకులు,సెలబ్రిటీలు సైతం బానిసలయ్యారు. గతంలో డ్రగ్ మాఫియా పాలకుల ఆమోదంతో పెచ్చుమీద నీళ్లు పోయినట్టు పెరిగింది. కానీ సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత ఈ మత్తు మాఫియాపై ఉక్కుపాదం మోపారు అని వ్యాఖ్యానించారు.



విద్యార్థులు మత్తుకు బానిసలవకుండా, తమ కుటుంబ ఆశయాలను నిలబెట్టాలని ఆయన సూచించారు. విద్యార్థులు యాంటి డ్రగ్ వారియర్లుగా మారాలి. సమాజాన్ని రక్షించడానికి ముందుండాలి అంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి యాంటి నార్కోటిక్ బ్యూరో అధికారి పి.సీతారాం, డీఎస్పీ సైదులు,ఏసిపీ లక్ష్మీనారాయణ,సీఐ విజయ్ కుమార్ తదితరులు హాజరై, డ్రగ్స్‌ను ఎదుర్కొనేందుకు ప్రతి యువకుడూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఇవే కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి "డ్రగ్ ఫ్రీ సమాజం..నా బాధ్యత" అంటూ ప్రతిజ్ఞ చేయించారు.

ముఖ్యంగా ఫౌండేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే, పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి, న్యాయవాది సబియా సుల్తానా,సామాజిక కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే ఎక్కడి వారు అక్కడే..

### ప్రాణాలు పణంగా పెట్టి వాగు దాటుతున్న ప్రజలు,విద్యార్థులు, వ్యవసాయ కూలీలు,జనం..

### లాలాపేట వాగును సందర్శించిన బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి..





**ప్రజావినికిడి,(కొందుర్గు):**ఉమ్మడి మండలంలో కురిసిన భారీ వర్షానికి లాలాపేట వాగు ఉప్పొంగి చేన్ల పనులకు వెళ్లిన రైతులు, విద్యార్థులు,వివిధ పనులపై ఊరు దాటి వెళ్లిన ప్రజలు ఇళ్లకు చేరుకోవడానికి ఇబ్బందిగా మారినటువంటి పరిస్థితి లాలాపేట,ఉమెంత్యాల గ్రామాల మధ్య ఉన్నటువంటి వాగు వద్ద నెలకొందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు.ఆకస్మికంగా వాగు పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన అక్కడున్న రైతులు వాహనదారులతో మాట్లాడి వాగు ఉధృతి తగ్గిన తర్వాతనే వాగు దాటాలని వారికి సూచించారు.కొందరు రైతులు సాహసం చేస్తూ ప్రాణాలు పణంగా పెట్టి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు దాటడానికి ప్రయత్నిస్తున్న వారని దయచేసి అలాంటి సాహసాలకు పూనుకోరాదని వారికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి లాలాపేట,ఉమ్మెంతాల్ ప్రజల చిరకాల కోరిక బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.వారితో పాటు కొందుర్గు మండల ఉపాధ్యక్షులు వద్ద చంద్రశేఖర్ చారి,వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి,భూపాల్ రెడ్డి,అంజయ్య తదితరులు ఉన్నారు.

# షాద్ నగర్ అసెంబ్లీకి విద్యుత్ కాంతులు..

**ఇటీవలే ఉప ముఖ్యమంత్రి దృష్టికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమస్యలు..**

**విద్యుత్ శాఖ సీఎండీని కలిసిన ఎమ్మెల్యే..**

**నియోజకవర్గానికి అవసరం మేరకు భారీ మంజూరులు..**

**విద్యుత్ సమస్యల నివారణ కోసం 32 కిలోమీటర్ల మేరకు కండక్టర్ వైర్లు**

**74.2 కిలోమీటర్ల మేరకు కేబుల్ వైర్లు**

**798 విద్యుత్ స్తంభాలు,79 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**విద్యుత్ సమస్యలతో తరచూ అంధకారం,లోవోల్టేజి తదితర సమస్యలు ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి.ఈ నేపథ్యంలో గత నెల జులై 19న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన ఎమ్మెల్యే శంకర్ సమస్యలను లిఖితపూర్వకంగా వివరించారు.పరిష్కారాలను సాధించారు.

ఇటీవల షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రజలను నేరుగా కలుసుకొని సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందడుగు వేసిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో పురపాలికతో పాటు నియోజకవర్గంలోని మండలాలన్నీ తిరిగి ఆయన విద్యుత్ సమస్యలను సేకరించారు.తరచూ విద్యుత్ కోతలులో వోల్టేజ్ సమస్యలను ఆయన తెలుసుకున్నారు.గతంలోనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సూచన మేరకు విద్యుత్ శాఖ సీఎండి వద్దకు వెళ్లి కలిసిన ఆయన ఇక్కడికి విద్యుత్ సమస్యలను కూలంకషంగా ఆయనకు వివరించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఇక నియోజకవర్గానికి సంబంధించి సిఎండి ముషారఫ్ అలీఫరూకీ పలు వరాలను అందించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిఫారసులకు పలు సమస్యలను తీర్చుతూ మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.షాద్ నగర్ అసెంబ్లీ పరిధిలోని కొత్తూరు,నందిగామ,షాద్ నగర్, కొందుర్గు,కేశంపేట, జిల్లేడు చౌదరిగుడ మండలాలలో విద్యుత్ సమస్యల నివారణ కోసం 32కిలోమీటర్ల మేరకు కండక్టర్ వైర్లు,74.2 కిలోమీటర్ల మేరకు కేబుల్ వైర్లు, 798 విద్యుత్ స్తంభాలు,79 ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ సందర్భంగా సీఎండీకి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,విద్యుత్ సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.వార్డుల వారీగా పర్యటన చేపట్టామని,ప్రజల సమస్యలు తీర్చేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# "ప్రెస్" ముసుగులో ప్రతిష్టను తగ్గించే వాహనాలు..

## జర్నలిజం గౌరవాన్ని అపహాస్యం చేస్తున్న మోసగాళ్లు..

### జర్నలిజానికి సంబంధం లేనివారు వాహనాలపై 'ప్రెస్.. స్టిక్కర్లు అతికించి తిరుగుతున్న దుస్థితిని ఆపాలని నిజమైన విలేఖరుల వినతి.. చర్యల కోసం పోలీస్ కమిషనర్‌కు విజ్ఞప్తి..

**ప్రజావినికిడి,(నిజామాబాద్):**

నిజమైన జర్నలిజం అంటే ప్రజా సమస్యలను వెలికి తీయడం,ప్రభుత్వాన్ని నిజాయితీగా ప్రశ్నించడం,ప్రజా సమస్యలను తీరుస్తూ సమాజానికి అద్దంపట్టే విధంగా వృత్తిపరంగా జీవించడమే.కానీ ఇటీవలకాలంలో యూట్యూబ్,సోషల్ మీడియా జర్నలిస్టులు అంటూ ఎలాంటి అర్హత లేకున్నా కొన్ని ప్రాంతాల్లో "జర్నలిస్ట్" అనే ప్రతిష్టత్మక పదాన్ని మాస్కుగా ఉపయోగించుకుని, వాహనాలపై "ప్రెస్" స్టిక్కర్లు అతికించి, నకిలీ ఐడి కార్డులు ఏర్పాటు చేసుకొని తిరిగే నకిలీ విలేఖరులు మన ప్రజావ్యవస్థపై మచ్చలుగానూ, నిజమైన విలేఖరుల గౌరవాన్ని అపహాస్యం చేసే స్థితికి తీసుకువచ్చారు.

### ప్రెస్ స్టిక్కర్ల దుర్వినియోగం నిజామాబాద్‌లో విచిత్ర దృశ్యం..

నిజామాబాద్ జిల్లా ముఖ్యంగా అర్బన్ పరిధిలో రోజుకు వందల వాహనాలు "ప్రెస్" స్టిక్కర్లు వేసుకుని తిరుగుతున్నాయని, వీటిలో అనేకం జర్నలిజంతో సంబంధం లేనివారని ప్రజలు గమనిస్తు ఆరోపిస్తున్నారు. వీరి లక్ష్యం ట్రాఫిక్ ఆంక్షలు దాటడం,పోలీసు తనిఖీలను తప్పించుకోవడం మాత్రమే కాకుండా అక్రమ వసూళ్లకు పాల్పడడం.. జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో నిజమైన విలేఖరుల మాదిరిగానే నకిలీ విలేకరులు ముసుగు ధరించి ప్రయోజనాలు పొందే ప్రయత్నం

**కొంతమంది చేస్తున్న వైనం బాధాకరం..**
**నిజమైన జర్నలిస్ట్‌లఆవేదన గౌరవాన్ని రక్షించండి..**

ఈ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు,పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఇందులో "ప్రెస్"ముసుగులో తిరుగుతున్న



తెలంగాణ
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Telangana Journalists Sankshema Sangham
Gangasthan Phase -1, Nizamabad. 503002. TS .

| PRESIDENT | GENERAL SECRETARY | TREASURER |
|---|---|---|
| D.L.N. CHARY | SITHARLA SURESH | T. PANDU |
| 95509 41194 | 96033 22119 | 94415 25236 |

Date: 04:08:2025.

D.L.N. Chary M.A, B.Ed.
Dist: President, (TJSS) NZB.

PRESIDENT

నకిలీ విలేఖరులపై చర్యలు తీసుకోవాలని,ఎవరి ఐడెంటి కార్డు వారే తయారు చేసుకోవడం ఏమిటని,ప్రభుత్వం గుర్తింపు లేకుండానే సొంతంగా ఒక సంస్థ పేరు పెట్టుకొని వాళ్లే ఐడి కార్డులు తయారు చేసుకొని అమ్ముకోవడం జరుగుతుందని ఈ ఐడి కార్డుల ముసుగులో అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని వీరిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారి వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.

జర్నలిజం ఒక వృత్తి కాదు..అది సమాజ సేవా మార్గం కచ్చితంగా విద్య, అనుభవం, సమాజపట్ల నిబద్ధతతో

తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం
Reg. 288 / 2020
TJSS
TELANGANA JOURNALIST SANKSHEMA SANGHAM

నిజాయితీగా పనిచేస్తున్న జర్నలిస్టుల ఆవేదనను అలక్ష్యం చేయరాదు. 20-30 ఏళ్లుగా ప్రజల కోసం శ్రమిస్తున్న సీనియర్ జర్నలిస్టులు ప్రస్తుతం నకిలీ విలేఖరుల వల్ల తాము గౌరవం కోల్పోతున్నామనే బాధను వ్యక్తపరుస్తున్నారు.

పత్రికా స్వేచ్ఛను నిలబెట్టాలి అంటే ముందుగా దాని గౌరవాన్ని కాపాడాలి. జర్నలిజం వ్యాపారం కాదు,బాధ్యతగా భావించాల్సిన సమయం ఇదే.

నిజమైన విలేఖరుల ఆవేదన ప్రభుత్వ వ్యవస్థ గమనించాల్సిన అవసరం ఉంది. "ప్రెస్" అనే పదం కలిగిన స్టిక్కర్‌తో ఎటు పోతే అటు అనుకునే దుర్వినియోగాలను నియంత్రించాలి. మీడియా గౌరవాన్ని కాపాడే చర్యలకు అధికారులు తక్షణం ముందుకు రావాలని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# భూ భారతి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**షాద్ నగర్ ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే..**

**వచ్చిన దరఖాస్తులపై దృష్టి సారించాలని తహసీల్దారులకు ఎమ్మెల్యే ఆదేశాలు..**

**దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై తహసీల్దార్లు దృష్టిసారించి వేగవంతంగా పరిష్కరించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,షాద్ నగర్ ఆర్డీఓ ఎన్ ఆర్ సరిత,అదేవిధంగా నియోజకవర్గంలోని ఆయా మండలాల తహసీల్దార్లను ఆదేశించారు.సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..భూభారతి రెవెన్యూ సదస్సుల్లో షాద్ నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి వెంటనే పరిష్కారం చేయాలన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన సక్సేషన్, పెండింగ్ మ్యుటేషన్, పీవోపీ,డీ.ఎస్. పెండింగ్ అన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నందున దరఖాస్తుల పరిష్కారానికి తగినచర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని ఆదేశించారు. వచ్చేవారం చేపట్టిన చర్యలపై తిరిగి సమీక్షించడం జరుగుతుందన్నారు.మీసేవా ద్వారా వచ్చే బర్త్,డెత్,ఆదాయ, స్థానికం,ఆఫ్ లైన్ సర్టిఫికెట్స్‌ను ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని తహసీల్దార్లకు ఎమ్మెల్యే శంకర్ సూచించారు.

# రామేశ్వరంరహదారి దుస్థితి..అధ్వాన్నం





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకరయ్య..

మా రామేశ్వరం శంకరయ్య దర్శనానికి వెళ్లే దారి వైపు కొంచం చూడండి..ఎంతో పవిత్ర మైన పుణ్య క్షేత్రం షాద్ నగర్ మున్సిపాలిటీ కి కూత వేటు దూరంలో ఉన్న రామేశ్వర రామ లింగేశ్వర స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు తీరని భాదలు...పవిత్ర మైన శ్రావణ మాసం కావటం...భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ఆ శివయ్య దర్శనానికి వెళ్లాలంటే రహదారి అంతా గుంతల మయం.ఎన్ హెచ్ 44 నుండి రామేశ్వరం గుడి కి వెళ్లే దారి గుంతల మయం కావటం వలన భక్తులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. అంతే కాకుండా వర్షాలు పడినప్పుడు రామేశ్వరం వెళ్లి ఆ భోళా శంకరుని దర్శనానికి వెళ్లే భక్తులు చాలా ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అడ్వకేట్..అదేవిధంగా బీజేపీ నాయకులు కాసోజు శివ ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే శంకరయ్య సారు స్పందించి భక్తుల మోర కొంచం ఆలకించి.. అబంధిత అధికారులకు తెలియజేసి ఎన్ హెచ్ 44 రహదారి నుండి రామేశ్వరం గుడి వరకు రోడ్డు వేయించాలని భక్తులందరి తరపున కోరుకుంటున్నాము.

# అధ్వానంగా మారిన కేశంపేట కోనాయపల్లి రోడ్డు..

**పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం..**

**ప్రభుత్వాలు మారిన ప్రజల రాతమారని వైనం..**

ప్రజావినికిడి, (కేశంపేట):

ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఒకపక్క ఫార్మసిటీ ఒకపక్క త్రిబుల్ ఆర్ పక్కన ఉన్నటువంటి కందుకూరు కేశంపేట మండలాలకు అనుసంధానంగా ఉండి వయా మహేశ్వరం నుండి హైదరాబాద్ వెళ్లే రోడ్డు కావడంతో ఎక్కువ సంఖ్యలో వాహనదారులు ప్రయాణించే రోడ్డు అద్వాన్న స్థితిలో ఉంది.కందుకూరు మండల పరిధి వరకు డబల్ రోడ్డు పూర్తిగా కంప్లీట్ అయ్యింది.అక్కడినుంచి కేశంపేట్ మండల పరిధి రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులకు నరకంగా మారిన పరిస్థితి.షాద్ నగర్ నియోజక వర్గ నాయకులు ఈ రోడ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధతో పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల శాఖ డిమాండ్ చేస్తుంది.





ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## తెలుగు సినిమా గర్వించే స్థాయిలో

# మహేంద్రగిరి వారాహి

## : నిర్మాత కాలిపు మధు..!!

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**



'రాజా శ్యామల ఎంటర్టైన్మెంట్స్' బ్యానర్ లో నిర్మాత మధు కలిపు కృష్ణవంశీ దర్శకత్వంలో రంగమార్తాండ చిత్రాన్ని నిర్మించారు. విమర్శకుల ప్రశంశలు పొందిన ఆ సినిమా తరువాత నిర్మాత కాలిపు మధు సుమంత్ హీరోగా సూపర్ నేచురల్ థ్రిల్లర్ సినిమా "మహేంద్రగిరి వారాహి" సినిమా చేస్తున్నారు.ఈ సందర్భంగా నిర్మాత కాలిపు మధు మాట్లాడుతూ, "తమ బ్యానర్ నుంచి వచ్చిన 'రంగమార్తాండా' సినిమా ఎంత గొప్ప గుర్తింపును సంపాదించుకుందో 'మహేంద్రగిరి వారాహి' అంతకంటే మంచి గుర్తింపును సంపాదించుకొని బ్లాక్ బస్టర్ హిట్ గా నిలుస్తుందనే నమ్మకాన్ని అయితే వ్యక్తం చేశారు.ఇక ఈ సినిమాకు సంబంధించిన షూట్ ఆల్మోస్ట్ పూర్తవ్వగా రీసెంట్గా ఈ సినిమాకు సంబంధించిన డబ్బింగ్ పనులను స్టార్ట్ చేశారు.ఇక ఇప్పటి వరకు ఈ సినిమా నుంచి ఒక గ్లింప్స్ రిలీజ్ చేశాము,ఫస్ట్ లుక్ అలాగే గ్లింప్స్ కు మంచి ఆదరణ లభించింది,తొందర్లోనే టీజర్ ను రిలీజ్ చేసి ప్రమోషన్స్ స్టార్ట్ చేయాలనే ఉద్దేశ్యంలో ఉన్నాము.తెలుగు సినిమా గర్వించే సినిమాగా మహేంద్రగిరి వారాహి సినిమాను రూపొందిస్తున్నాము, ఈ సినిమాలో మరో స్టార్ హీరో,స్టార్ హీరోయిన్ నటించబోతున్నారు, వాటి వివరాలు త్వరలో తెలియజేస్తాము" అన్నారు.

వారాహి అమ్మవారి గొప్పతనాన్ని తెలియజేసే విధంగా ఉండబోతున్న ఈ సినిమాని చూడడానికి ఇప్పటికి ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంతోష్ జాగర్లపూడి ఈ సినిమాను చాలా డిఫరెంట్ గా ఉన్నత స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. హీరో సుమంత్ అనగనగా సినిమాలో ఎలాగైతే తన యాక్టింగ్ తో ప్రేక్షకులను కట్టి పడేసాడో 'మహేంద్రగిరి వారాహి' సినిమాతో నెక్ట్స్ లెవల్ పర్ఫామెన్స్ ని ఇవ్వబోతున్నారు.అలాగే ఆయన 25 సంవత్సరాల సినీ కెరియర్ లో ఈ సినిమా ఒక గొప్ప మూవీగా నిలువబోతుందనే కాన్ఫిడెంట్ ను వ్యక్తం చేస్తున్నారు.

# షాద్ నగర్ అసెంబ్లీలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రాంభించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

## ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడములో విఫలమైన కాంగ్రెస్

## గ్రామాల సంపూర్ణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం - నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు

**ప్రజావినికిడి,(నందిగామ):** ఇంటింటికి బీజేపీ కార్యక్రమం భాగంగా నందిగామ మండలంలోని నర్సప్పగూడ గ్రామంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు అరవింద్,స్థానిక బీజేపీ నాయకులతో కలిసి,ప్రధానమంత్రి నరేంద్రమోదీ 11ఏళ్ల సుపరిపాలన,విజయాలను కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించారు.ఈ సందర్భముగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో మార్పు రాలేదు%%% ప్రజల జీవనంలో మార్పు చోటుచేసుకోలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో "మార్పు" అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను హామీగా ఇచ్చి, తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసింది. వృద్యాప్య పెన్షన్స్ 2వేలు నుండి 4 వేలు,దివ్యంగుల పెన్షన్ పెంచలేదు మహిళలకు నెలకు 2500 మహిళా కానుక ఏమైంది విద్యార్థులకు ఇస్తాన్న స్కూటీలు లేవు కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు నిధులు లేవు అభివృధి లేదు 10 ఏళ్ల బీఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే మార్గాన్ని అనుసరిస్తోంది. తెలంగాణలో అవినీతికి మరో పేరుగా మారిన కాంగ్రెస్,ఇకపై రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపే అర్హతే లేని పార్టీగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంక్షేమ ఫలాలు



పారదర్శకంగా ప్రతి ఇంటికి చేరాలంటే,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సౌభాగ్యం బీజేపీతోనే సాధ్యమని స్పష్టంగా తెలియజేయడం జరిగింది.గ్రామములోని పెన్షన్ తీసుకునే మహిళలు రైతులను కలసి వారి సమశ్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి మండల కార్యదర్శులు ఏ.నర్సింహ,పి.హేమంత్, మాజీ మండల అధ్యక్షులు బి.లక్ష్మయ్య,నర్సప్పగూడ శక్తి కేంద్రం ప్రముఖ్ సి అశోక్,అడ్వకేట్ ప్రభాకర్ చారి,కే.సత్యం,నక్కల అశోక్,విక్రాంత్, బి.వెంకటేష్, జంగయ్య, వజ్రం, రైతులు:బుగ్గ వెంకయ్య,కె వెంకటయ్య,బుగ్గ సత్తయ్య, విఠలయ్య,తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి వచ్చే పిర్యాదులకు అధిక ప్రాధాన్యత

## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి -ప్రజావాణికి (82) ఫిర్యాదులు..

ప్రజావినికిడి, (రంగారెడ్డి):ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (82) ఫిర్యాదులు వచ్చాయని,వాటిని వెంటనే



సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ57,ఇతర శాఖలకు25,మొత్తం 82దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ హాస్టల్స్ ,పాఠశాల విద్యార్థులకు అందించే ఆహారాన్ని తయారు చేసే చోటు,వంటగది పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పౌష్టికాహారాన్ని



అందించాలన్నారు.విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు.

ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశం..

## పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి,చెట్టెం రామ్ మోహన్ రెడ్డి..




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఎవరు వచ్చిన పాలమూరును ఎండా బెట్టారని మాట్లాడు తున్నారు.ముఖ్యమంత్రి,మంత్రులు ప్రతి సందర్భంగా అలానే మాట్లాడుతున్నారు.నెట్టెంపాడు,బీమా,కోయిల్ సాగర్ నుంచి నీళ్లు ఎలా వస్తున్నవిమేము ఏమి చేయక పోతే ఈ రెండేళ్లలో కాంగ్రెస్ పాలమూరుకు ఏమి చేశారో చెప్పాలి.90 శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ని ఎందుకు మిగితా 10 శాతం పూర్తి చేయడం లేదుఇరిగేషన్ మంత్రి నీటి పై చిత్తశుద్ధి లేదు.ఎస్ఎల్ బిసి లో ఇప్పటి వరకు శవాలు బయటకి తీయలేదు.ప్రభుత్వం అసమర్థత...ఒక్క సమీక్ష అయిన చేస్తున్నారా..కొడంగల్ లో పనులు ప్రారంభం అయ్యాయా..?మేము చేసినా అభివృద్ధి కి ప్రతి రూపాయి లెక్క మా వద్ద ఉంది188 చెక్ డ్యామ్ కట్టం..వేల ఎకరాల్లో పంటలు పండుతున్నవి.కాంగ్రెస్ హయం లో ఇప్పటి ముఖ్యమంత్రి జలయజ్ఞం కాదు ధన యజ్ఞము అన్నారు.కేసీఆర్ ని బాద్నామ్ చేసి అధికారం లోకి వచ్చారు.కాళేశ్వరం కమిషన్ ఇవ్వక ముందే లీకులు ఇస్తున్నారు.కేసీఆర్ పై కేసు అవుతాధి అని లీక్ ఇస్తున్నారు.కమిషన్ రిపోర్టుతో బద్నామ్ చేయాలనే కుట్ర..కాంగ్రెస్ టార్గెట్ కేసీఆర్..లక్ష కోట్లు తింటే మెడిగడ్డ, అన్నారం,సుందిళ్ల ఎక్కడివి.కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక అత్యధిక వరిపంట పండింది.కేసీఆర్ హయాంలోనే 24 గంటల కరెంట్ ఇచ్చాం..

కాంగ్రెస్ ప్రభుత్వంలో నిత్యం కరెంట్ కోతలు..కేసీఆర్ ఆలోచన అంత రైతుల గూర్చే..రైతు బాగుపడితే అన్ని కులాల వాళ్ళు బాగుపడుతారని ఆయన ఆలోచనకాళేశ్వరం పియర్స్ రిపేర్ చేయకుండా కేసీఆర్ పై నెపం వేయాలని ప్రభుత్వం చూస్తోంది.కేసీఆర్ ని మీరు ఏమి చేయలేరు.మేము న్యాయ పోరాటానికి వెళ్తాము.కాళేశ్వరం పై లీక్ లు ఇచ్చి పైసచిక ఆనందం పొందుతున్నారు.కాళేశ్వరం వద్ద నే హరీష్ రావు పడుకొని పనులను పరిశిలించి అక్కడే ఉండి కట్టించారు.హరీష్ రావు ప్రాజెక్టు ల పై దృష్టి పెట్టి కట్టించింది పాపం అయ్యిందా..?గత ప్రభుత్వం లో ఏమి చేయనిదే 8.50 ఎకరాల్లో పంటలు పండయా..?కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు గుండె ఆగి ఎంతో మంది చనిపోతున్నారు.ప్రాజెక్టు లపై దృష్టి పెట్టకుండా కాలయాపన చేయవద్దని కాంగ్రెస్ కి సూచన..ఏ కమిషన్ వేసిన కాంగ్రెస్ టార్గెట్ కేసీఆర్..కట్టుకథలకు బిఆరెస్ భయపడాదు.కాళేశ్వరం ని కేంద్ర మంత్రులు అద్భుత ప్రాజెక్టులన్నారు.చాలా దేశాల్లో అనేక ప్రాజెక్టులు కూలి పోయాయిఎన్నికల కోసం పిలర్ల క్రింద బాంబ్ పెట్టారు కావొచ్చు.మాకు అనుమానం ఉంది..మా ప్రభుత్వం వచ్చాక విచారణ చేస్తాం.అని అన్నారు.

## ఒక్క నేరానికి బహుళ కేసులు చెల్లవ్
## కౌశిక్ రెడ్డిపై కేసుల విచారణ మీద హైకోర్టు స్టే



హైదరాబాద్, ఆగస్టు 4 సీఎం రేవంత్ రెడ్డిని అగౌరవ పర్చడంతోపాటు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై నమోదైన బహుళ కేసుల విచారణపై హైకోర్టు స్టే విధించింది. ఒక ఎమ్మెల్యేగా.. సీఎంను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ పార్టీ నేతలు చేసిన ఫిర్యాదులపై వివిధ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.ఒక నేరానికి బహుళ కేసులు నమోదు చేయడం చెల్లదని కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ను విచారించిన జస్టిస్ కె.లక్ష్మణ్ సారథ్యంలోని బెంచ్.. ఒకే నేరానికి బహుళ కేసులు నమోదు చేయడం చెల్లదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఆయా కేసుల్లో తదుపరి చర్యలు చేపట్టకుండా స్టే విధించింది.. ఈ మేరకు వివరణ ఇవ్వాలని పోలీసులకు నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను 19కి వాయిదా వేసింది.

# ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే ఊరుకునేది లేదు

## -ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..





**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడా రామాలయం నందు నూతన దేవాలయం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా అక్కడ కొన్ని రోజుల క్రితం చేపడుతున్న పనుల్లో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేటు వ్యక్తి అట్టి దేవాలయం మధ్యలో నుంచి దారి కావాలని లేనిపక్షంలో డబ్బులు ఇవ్వాలని దేవాలయం సభ్యులను కొద్దీ రోజులుగా ఇబ్బంది పెడుతున్న నేపథ్యంలో,అట్టి వివాదం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి బండ్లగూడా దేవాలయ కమిటీ సభ్యులు,బండ్లగూడా గ్రామ పెద్దలు తీసుకొచ్చారు.దానిలో భాగంగా సోమవారం రోజు సుధీర్ రెడ్డి స్థానిక జీ.హెచ్.ఏం.సీ.అధికారులచే అట్టి ప్రాంతంలో పర్యటించారు.దానిలో భాగంగా అట్టి ప్రైవేటు వ్యక్తులు మాకు గుడి ఆవరణ నుంచి రోడ్డు ఇవ్వాలని అడిగిన నేపథ్యంలో దానికి సంబంధించిన పత్రాలు అధికారులు పరిశీలించి ప్రైవేటు వ్యక్తుల దగ్గర ఉన్న పత్రాలు నకిలీ అని తేల్చిచెప్పారు.గతంలో అట్టి దేవాలయం పక్కన ఉన్న రోడ్డు ఆక్రమించి నూతన ఇంటి నిర్మాణం చేపట్టి మరొకరికి విక్రయించడం జరిగింది అని దేవాలయం సభ్యులు ఆరోపించారు.అనంతరం అధికారులు పత్రాలు పరిశీలించి వారికి దేవాలయం ఆవరణలో నుంచి రోడ్డు ఇవ్వాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు.దేవాలయం సభ్యులు నిర్భయంగా దేవాలయం నిర్మాణం చేసుకోవచ్చు అని చెప్పారు.మళ్ళీ దేవాలయం నిర్మాణ పనుల్లో ప్రైవేటు వ్యక్తులు జోక్యం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే పక్కన ఉన్న రజక,కుమ్మర్ల స్మశానవాటిక దగ్గర దాదాపు వంద గజాల స్థలం ఇట్టి వ్యక్తులు కబ్జా చేయడం జరిగింది.అందులో నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో మున్సిపల్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి కులగొట్టిపోవడం జరిగింది.మళ్ళీ ఇప్పుడు అదే స్థలంలో నూతన నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో అట్టి స్థలం కాపాడాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేస్తే చూస్తూ ఊరుకోమని తెలిపారు.వెంటనే అట్టి స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మించాలని అధికారులను ఆదేశించారు.అలాగే రామాలయం స్థలంలో నిర్మాణం చేపట్టుకోవచ్చని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ వంశీకృష్ణ,టౌన్ ప్లానింగ్ అధికారి విజయలక్ష్మి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,చెరుకు ప్రశాంత్ గౌడ్,జగదీశ్వర్, శంకరయ్య,యాదయ్య,సుదర్శన్,రాములు గౌడ్,రాజు గౌడ్,భవాని శంకర్,లక్ష్మయ్య గౌడ్,పాండు గౌడ్,శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అద్భుత విజయం

**రసవత్తరంగా సాగిన మ్యాచ్**

**భారత్ 6 పరుగుల తేడాతో విన్**

**ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమం**







లండన్ ఓవల్ టెస్టులో భారత్ అద్భుత విజయం సాధించింది. ఐదో మ్యాచ్‌లో నెగ్గాలంటే 35 పరుగులు కాపాడుకుంటూ, నాలుగు వికెట్లు పడగొట్టాల్సిన దశలో టీమ్ఇండియా అద్భుతంగా పోరాడింది. 339-6తో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్?ను 367 పరుగులకే ఆలౌట్ చేసింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్?లో భారత్ 6 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో ఐదు మ్యాచ్?ల సిరీస్ 2-2తో సమం అయ్యింది. 339-6తో ఐదో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్, మరో 28 పరుగులు చేసి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 367 స్కోర్?కే ఆలౌటైంది. ఐదో రోజు ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వికెట్లతో, 35 పరుగులు కావాల్సిన దశలో ఆట ప్రారంభించింది. ఈ దశలో టీమ్ఇండియా ఐదో రోజు తొలి ఓవర్?లోనే జెమీ స్మిత్ వికెట్ తీసింది. ఆ తర్వాత జెమ్మీ ఓవర్టన్, జోష్ టంగ్ వికెట్లు కూడా తొందరగానే కూల్చినా, గస్ అట్కిసన్ (29 బంతుల్లో 17 పరుగులు) పోరాడాడు. మరోవైపు, గాయపడిన వోక్స్ బ్యాటింగ్?కు వచ్చాడు. ఈ దశలో అట్కిసన్ పోరాడాడు. వీలుచికినప్పుడల్లా పరుగులు సాధిస్తూ, టీమ్ఇండియా అభిమానుల్లో గబులు రేపాడు. కానీ, చివర్లో సిరాజ్ అద్భుత బంతికి అట్కిసన్?ను బౌల్డ్? చేసి జట్టుకు విజయం ఖరారు చేశాడు. టీమ్ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 5, ప్రసిద్ధ్ కృష్ణ 4, ఆకాశ్ దీప్ 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ సిరీస్?లో తొలి మ్యాచ్?లో ఇంగ్లాండ్ నెగ్గాగ, ఎడ్జ్?బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్?లో భారత్ విజయం సాధించింది. ఇక ప్రతిష్ఠాత్మక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమ్ఇండియా పోరాడి ఓడింది. నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్ మరోసారి భారత్?పై పైచేయి సాధించి నెగ్గింది. దీంతో నాలుగు టెస్టులు ముగిసేసరికి ఇంగ్లాండ్ 2-1తో లీడ్?లోకి వెళ్లింది. తాజాగా లండన్ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్?లో టీమ్ఇండియా అద్భుతంగా పోరాడి 6 పరుగుల విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2తో సమం అయ్యింది.

భారత్ చారిత్రాత్మక విజయానికి 5 ప్రధాన కారణాలు..

ఓవల్ టెస్ట్‌లో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంత తక్కువ తేడాతో భారత్ విజయం సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఐదో టెస్టులో భారత్ విజయం అందుకోవడంతో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2తో డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్ కేవలం 224 పరుగులకే ఆలౌట్ కావడం నుంచి 6 పరుగుల చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం వరకు చాలా అద్భుతాలు జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత జట్టు విజయం సాధించడానికి దోహదపడిన ఐదు విషయాలు గురించి తెలుసుకుందాం. జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్ట్ ఆడటం లేదు, కాబట్టి మహ్మద్ సిరాజ్ భారత్ అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్. పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తూ, అతను మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ మానసికంగా చాలా బలంగా కనిపించాడు, అతని ప్రతి బంతి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ముప్పతిప్పలు పెట్టింది. అతని బాడీ లాంగ్వేజ్ చూసి, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్ బౌలింగ్ కూడా చాలా భిన్నంగా కనిపించింది. సాధారణంగా భారత జట్టు లీడ్ బౌలర్ బాగా రాణిస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ అతనికి మద్దతు లభించదు. ఓవల్ టెస్ట్‌లో, ఒకవైపు, మహమ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తూ 9 వికెట్లు పడగొట్టాడు, అయితే ప్రసిద్ధ్ కృష్ణ అతనికి పూర్తి మద్దతు ఇచ్చి మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్ అంతటా, భారత జట్టు యాజమాన్యం బ్యాటింగ్‌లో ప్రత్యేక వ్యూహాన్ని అనుసరించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 153 పరుగులకే 6 వికెట్లు కోల్పోగా, చివరి 4 వికెట్లు 71 పరుగులు జోడించి భారత్ గౌరవప్రదమైన స్కోరును 224కు చేర్చింది. రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి వాషింగ్టన్ సుందర్ 53 పరుగులు చేసి, భారత స్కోరును 400కి దగ్గరగా తీసుకెళ్లాడు. సుందర్ ఇన్నింగ్స్ ఆడి ఉండకపోతే, ఇంగ్లాండ్‌కు 330-340 లక్ష్యాన్ని సాధించి ఉండేది. ఐదో రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి 35 పరుగులు చేయాల్సి వచ్చింది. ఐదో రోజు కేవలం 4 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశారు. ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత, భారత జట్టుకు కొత్త బంతి అందుబాటులో ఉంది. సిరాజ్, కృష్ణ పాత బంతిని చాలాసార్లు స్వింగ్ చేస్తున్నారు, దీని కారణంగా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ ఆడలేకపోయారు. భారతదేశం కొత్త బంతిని తీసుకొని ఉంటే, బహుశా అది పాత బంతి కంటే ఎక్కువగా బౌన్స్ అయ్యేది, అటువంటి పరిస్థితిలో ఆడటం బ్యాట్స్‌మెన్‌కు ఈజీ అయ్యేది. యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌కు ముందు 8 ఇన్నింగ్స్‌లలో 323 పరుగులు చేశాడు. అదే సమయంలో, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోని చివరి 6 ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ నిరంతరం విఫలమై ఉన్నాడు. చివరగా, ఓవల్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల ఆధిక్యంలోకి వచ్చినప్పుడు జైస్వాల్ సెంచరీ చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, జైస్వాల్ 118 పరుగులు చేసి తన దాహాన్ని తీర్చుకున్నాడు. అతని కారణంగా, భారతదేశం రెండవ ఇన్నింగ్స్‌లో 396 పరుగులను చేరుకోగలిగింది.

## క్రిస్ వోక్స్ రియల్ హీరో..!



క్రికెట్‌లో ఒంటి చెత్తో బ్యాటింగ్ అంటే మాటలు కాదు. ఒకవైపు వికెట్లు పడిపోతుంటే.. తన తోటి ఆటగాళ్లు క్యాబిన్‌కి పరుగు పెడుతుంటే.. క్రీజ్ మీద ఒంటరిగా నిలబడి జట్టు గౌరవాన్ని కాపాడే బ్యాట్స్‌మెన్ నిజంగా హీరో. అలాంటి సందర్భాల్లో జట్టుకు పునాదిగా నిలిచేవాడే అసలైన వీరుడు. అలాంటి ఓ సందర్భమే ఓవల్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో జరిగింది. లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ వేదికగా భారత్ ,ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా అద్భుతం చేసింది. ఇంగ్లాండ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ కొట్టి.. సిరీస్‌ను సమం చేసింది. ఇంగ్లాండ్ పై ఓడిపోయే టెస్టులో 6 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ నమోదు చేసింది. ఐదో రోజు గెలుపుకి నాలుగు వికెట్లు కావాల్సి ఉండగా.. భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ 5 వికెట్లు, ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లు తీసి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు..ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో క్రిస్‌వోక్స్ గాయపడిన సంగతి తెలిసిందే. బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తూ క్రిస్ వోక్స్ గాయపడగా.. అతని భుజానికి తీవ్ర గాయమైంది. గాయం కారణంగా అతడు చేతికి స్లింగ్ తగిలించుకుని కనిపించాడు. దీంతో అతను ఈ మ్యాచ్‌కు పూర్తిగా దూరమైనట్లేనని అందరూ భావించారు. ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఒక్కొక్కరిగా పెవిలియన్‌కి వెళ్తుండటం.. మరో వికెట్ పడితే మ్యాచ్ భారత్ గెలవడం ఖాయం అనుకున్నప్పుడు.. అప్పుడు వచ్చాడు క్రీజులోకి క్రిస్ వోక్స్. అవసరమైతే క్రిస్ బ్యాటింగ్ చేస్తాడని జో రూట్ ముందుగానే చెప్పినట్టుగానే.. తన జట్టును ఓటమి నుంచి తప్పించడానికి క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కి వచ్చాడు. చేతికి గాయం కావడంతో ఒంటి చేత్తో బ్యాటుని పట్టుకుని క్రీజులోకి వచ్చాడు క్రిస్ వోక్స్. దీంతో అతనికి స్ట్రైయిక్ ఇవ్వకుండా గస్ అట్కిన్సన్ బ్యాటింగ్ చేయడం మొదలెట్టాడు. క్రిస్ వోక్స్ 11వ ఆటగాడిగా బ్యాటింగ్‌కు వచ్చినప్పటికీ.. ఒక బాల్ కూడా ఫేస్ చేయకముందే.. ఇండియా బౌలర్లు మ్యాజిక్ చేయడంతో ఇన్నింగ్స్ ముగిసిపోయింది.

## కోహ్లీ.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకో

**కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు**






వల్ వేదికగా భారత్-ఇంగ్లాండ్ మధ్య కీలకమైన ఐదో టెస్టు జరుగుతున్న వేళ, విరాట్ కోహ్లీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లీని టెస్టు క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్ నిర్ణయంపై పునరాలోచించాలని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. దేశానికి కోహ్లీ అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. థరూర్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్?గా మరింది. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు కోహ్లీ ప్రకటించారు.నేను ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లీని కొన్నిసార్లు మిస్ అయ్యాను. ఈ టెస్ట్ మ్యాచ్‌లో ఆయన లేని లోటు ఎంతగానో కనిపించింది. ఆయన అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యాలను పక్కన పెడితే, ఆయన ఓర్పు, అభిరుచి, మైదానంలో ప్రేరణ కలిగించే స్వభావం, ఆయన ఉనికి బహుశా ఫలితాన్ని మార్చగలిగే అంశాలు. విరాట్, దేశానికి మీ అవసరం ఉందని అన్నారు. అయితే, థరూర్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. దీంతో కోహ్లీ అభిమానులు, క్రికెట్ లవర్స్ థరూర్ ట్వీట్?ను కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. చాలా మంది అభిమానులు థరూర్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌లోకి తిరిగి రావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత బ్యాట్స్‌మెన్ పటిష్టమైన ప్రదర్శన కనబరిచినప్పటికీ సగటు అభిమాని మైదానంలో 'కింగ్ కోహ్లీ' లేని లోటు స్పష్టంగా కనిపించినట్లు శశి థరూర్ చెప్పుకొచ్చారు.36 ఏళ్ల విరాట్ కోహ్లీ భారత క్రికెట్ చరిత్రలో అనేక మైలురాళ్లను అధిగమించారు. ఆయన భారత్ తరఫున 123 టెస్టు మ్యాచ్‌లు ఆడారు. ఈ మ్యాచ్‌ల్లో ఆయన 46.85 సగటుతో 9230 పరుగులు సాధించారు. టెస్టు క్రికెట్‌లో కోహ్లీ బ్యాట్ నుంచి 30 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక వ్యక్తిగత స్కోరు 254లి (నాటౌట్). కోహ్లీ భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ కూడా. ఆయన నాయకత్వంలో భారత జట్టు 68 టెస్టులలో 40 విజయాలను నమోదు చేసింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే టీమ్ ఇండియా ఓటమి పాలవగా, 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి.

## విడాకులపై సైనా-కశ్యప్ యూటర్న్



ఇటీవలె విడిపోతున్నట్లు ప్రకటించిన బ్యాడ్మింటన్ జంట సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ మళ్లీ ఒక్కటయ్యారు. ఈ మేరకు "మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అంటూ సైనా శనివారం ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. "కొన్నిసార్లు దూరం వల్ల ఉనికి విలువ తెలుస్తుంది. బంధాన్ని కొనసాగించేందుకు మేము మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అని పోస్ట్‌లో పేర్కొంది. కశ్యప్‌తో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేశారు.కాగా, అంతకుముందు గత నెలలో సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ తమ ఏడేళ్ల వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్వయంగా సైనా వెల్లడించారు. ఎంతో ఆలోచించి, చర్చించిన అనంతరం తాను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సైనా ప్రకటించారు. "జీవితం కొన్ని సార్లు మనల్ని విభిన్న మార్గంలోకి తీసుకెళ్తుంది. సుదీర్ఘ చర్చలు ఎన్నో ఆలోచనల తర్వాత నేను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నాం. ప్రశాంతతను ఎంచుకున్నాం. ఈ సమయంలో మా గోప్యతకు గౌరవం ఇస్తారని భావిస్తున్నాం" అని సైనా తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుండగా వీరి మధ్య స్నేహం మొదలైంది. ఆ తర్వాత ప్రేమగా మారగా, 2018లో సైనా, కశ్యప్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గత కొంతకాలంగా వరుసగా గాయాల బారిన పడిన సైనా, ఫామ్‌ను కోల్పోయారు. చివరిసారిగా 2023 జూన్‌లో ప్రొఫెషనల్ సర్క్యూట్‌లో ఆడారు. తాను ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నట్లు గతేడాది ప్రకటించిన సైనా, కెరీర్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. సైనా ఒలింపిక్ కాంస్య పతకం, ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకింగ్‌తో ప్రపంచ ఐకాన్‌గా మారారు.సైనా అద్భుత కృషికి గానూ 2009లో అర్జున అవార్డు, 2010లో రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డులన్ను ఆమె అందుకున్నారు. సైనా ప్రధాన బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించడమే కాక వివిధ ట్రోఫీలు, పతకాలను కూడా సాధించారు. క్రీడల్లో ప్రపంచ నంబర్ 1 ర్యాంకింగ్‌ను కలిగి ఉన్న ఏకైక భారత మహిళా క్రీడాకారిణిగా రికార్డ్ నెలకొల్పారు. మరోవైపు, కాంపిటీటివ్ బ్యాడ్మింటన్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన కశ్యప్, ఆ తర్వాత కోచింగ్‌పై దృష్టిపెట్టారు. కశ్యప్ ప్రపంచ టాప్ 10లోకి ప్రవేశించి 2014 కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణాన్ని గెలుచుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత ఒక భారతీయ బ్యాడ్మింటన్ ఆటగాడు కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతకం సాధించడం అదే తొలిసారి.

# భగవంత్ కేసరి సీక్వెల్‌కు ప్రయత్నిస్తా



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషనల్ హిట్ అందుకుందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు అనిల్ రావిపూడి పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించగా, ఈ సినిమాకు ప్రేక్షకులను నుంచి మంచి స్పందన దక్కింది. ఇక ఈ సినిమా తాజాగా 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బెస్ట్ తెలుగు చిత్రం గా అవార్డును అందుకుంది. అయితే, ఈ సినిమాకు ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇక తమ సినిమాలో మంచి మెసేజ్ ఉండటంతో నేషనల్ అవార్డు గెలుచుకుందని నందమూరి బాలకృష్ణ సంతోషం వ్యక్తం చేశాడు. అయితే, ఈ చిత్ర సీక్వెల్‌పై దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా ఓపెన్ అయ్యాడు. ఈ సినిమాకు సీక్వెల్ చేయాలని తనకు కూడా ఉందని.. సరైన టైమ్ వచ్చినప్పుడు తప్పకుండా సీక్వెల్ ప్లాన్ చేసేందుకు ప్రయత్నిస్తానంటూ ఆయన కామెంట్ చేశాడు. దీంతో భగవంత్ కేసరి చిత్ర సీక్వెల్ ఒకవేళ ఉంటే, అది ఎలాంటి కంటెంట్‌తో వస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.




# జటాధర ఫస్ట్ లుక్

## : విభిన్న రూపాల్లో సుధీర్ బాబు, సోనాక్షి

టాలీవుడ్‌లో లేటెస్ట్ గా మైథాలజీ సినిమాలకు మంచి రెస్పాన్స్ అందుతున్న విషయం తెలిసిందే. ఇక ఆ రూట్లో హాట్ టాపిక్‌గా మారిన చిత్రం 'జటాధర'. సుధీర్ బాబు, బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా ముఖ్య పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ఓ వర్గం ఆడియెన్స్ ను మొదటి నుంచి ఎంతగానో ఎట్రాక్ట్ చేస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్‌తో పాటు పలువురు పేరున్న నిర్మాతలు కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముఖ్యంగా, మైథాలజీ ఆధారంగా ఒక కొత్త కథను అందించనున్న ఈ ప్రాజెక్ట్ టీజర్‌కు ముందు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ తో మరింత హైప్ క్రియేట్ చేసుకుంది. ఈ సినిమాకు సంబంధించి మొదటిసారి సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. దర్శకులు వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్‌లు కలిసి రూపొందిస్తున్న ఈ చిత్రం వీఎఫ్ఎక్స్, స్టోరీటెల్లింగ్‌తో పాటు, మైథలజీ ఫాంటసీ కనెక్షన్ తో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో తీర్చిదిద్దనున్నట్టు సమాచారం. నిర్మాతల వివరణ ప్రకారం, ఇది మల్టీ లెవెల్ మైథాలజీ యూనివర్స్‌కు ఓ మెయిన్ ట్రెండ్ అని చెబుతున్నారు. లేటెస్ట్ గా రిలీజ్ చేసిన పోస్టర్‌తో ఈ అంచనాలు మరింత పెరిగాయి. రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సుధీర్ బాబు లార్డ్ శివుడి భక్తుడిగా త్రిషులం పట్టుకుని ఆకట్టుకున్నాడు. ఫిట్నెస్ విధానం, ఆ పవర్ బాడీ లాంగ్వేజ్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశాడు. వెనుక శివుడి రూపాన్ని పవర్ఫుల్ గా, ఆగ్రహంగా ప్రెజెంట్ చేయగా, అలాగే ఫ్లిప్ వర్షన్‌లో సోనాక్షి సిన్హా ధనపిశాచినిగా అగ్ని సంహారం చేసే విధంగా చూపించడం కాంబినేషన్‌ను మరింత హైలైట్ చేసింది. ఆమె చుట్టూ కాలిన చెట్లు, పాథాళ లోకాన్ని సూచించే క్రియేటివ్ మూడ్‌తో పోస్టర్ డిజైన్ ఆకట్టుకునేలా ఉంది.



# హీరోలకు పోటీగా తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. దశాబ్దంకు పైగా స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో వెలుగు వెలిగిన తమన్నా ఇప్పుడు కాస్త ప్రాధాన్యత తక్కువ ఉన్న పాత్రలు చేస్తూ, సీనియర్ హీరోల సినిమాల్లో పెద్దగా ప్రాముఖ్యత లేని సినిమాలు చేయడం మనం చూస్తున్నాం. తమన్నా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు, కానీ ఆమె వయసు పెరగడం వల్ల ఆఫర్లు తగ్గుతూ వచ్చాయి. అందం విషయంలో మునుపటితో పోల్చితే ఏమాత్రం తగ్గని కారణంగా సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలకు మంచి స్పందన ఉంటుంది. పైగా తమన్నా ఎప్పుడూ ఏదో ఒక కారణం చేత వార్తల్లో ఉండటం వల్ల ఆమె గురించి అభిమానులు ఎప్పుడూ మాట్లాడుకుంటూనే ఉన్నారు. తమన్నా కొత్త వ్యాపారంకు ఏర్పాట్లు సినిమాల్లో ఆఫర్లు తగ్గడంతో తమన్నా వ్యాపారంలో అడుగు పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో చాలా మంది హీరోలు ఒక వైపు నటిస్తూనే మరోవైపు వ్యాపారంలో అడుగు పెడుతున్నారు. రెండు పడవల ప్రయాణం అన్నట్టుగా కాకుండా వ్యాపారాల్లో కేవలం పెట్టుబడి వరకు పరిమితం అవుతున్నారు. సన్నిహితులతో ఆ వ్యాపారాలు రన్ చేయిస్తున్నారు. టాలీవుడ్‌లో ఉన్న దాదాపు అందరు హీరోలకు ఏదో రకమైన వ్యాపారం లేదా వ్యాపారాలు ఉన్న విషయం తెల్సిందే. కొందరు రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు పెట్టడం మనం చూస్తూ ఉన్నాం. హీరోలకు ఏమాత్రం తగ్గకుండా తమన్నా సైతం వ్యాపారం చేసేందుకు రెడీ అయిందని వార్తలు వస్తున్నాయి. %ూశ్రీంశీ =ఝం% - మృణాల్, ఆ హీరోతో డేటింగా? నిజమెంత? జ్యూవెలరీ వ్యాపారంలో తమన్నా ఫ్యామిలీ ఇప్పటికే తమన్నా ఫ్యామిలీ జ్యూవెలరీ కి సంబంధించిన వ్యాపారం లో ఉంది. తమన్నా బ్రాండ్ ఇమేజ్ కారణంగా ఆ వ్యాపారం బాగానే ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పుడు తమన్నా సరికొత్త వ్యాపారంలో అడుగుపెట్టబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఆ వ్యాపారం ఏంటి అనే విషయంలో క్లారిటీ లేదు. కానీ అందుకు సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ వర్క్ జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తమన్నా ఏ వ్యాపారం లో అడుగు పెట్టినా ఖచ్చితంగా విజయాన్ని సొంతం చేసుకుంటుంది. కనుక ఆమె ముందు ముందు ఏ వ్యాపారాలు చేయబోతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తోటి హీరోయిన్స్ కొందరు నిర్మాణం వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో తమన్నా భవిష్యత్తులో ఆ పని కూడా చేసే అవకాశాలు ఉన్నాయి.

# నా నమ్మకం నిజమైంది



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన చిత్రం 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం లో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజ న్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. ప్రేక్షకులను మెప్పు పొందుతూ భారీ వసూళ్లను రాబడుతోంది. ఈ నేపథ్యంలో సత్యదేవ్, మీడియాతో మాట్లాడుతూ.. 'దర్శకుడు గౌతమ్ నాకు కింగ్‌డమ్ కథ చెప్పగానే ఎలాంటి లెక్కలు వేసుకోకుం డా వెంటనే ఈ సినిమా చేస్తున్నానని చెప్పాను.అంత నచ్చింది నాకు ఈ కథ. నా నమ్మకం నిజమై, ఇప్పుడు సినిమాకి ఇంతటి ఆదరణ లభిస్తుండటం సంతోషంగా ఉంది. ఎప్పుడైనా యాక్షన్ సీన్ ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలంటే దాని వెనుక బలమైన ఎమోషన్ ఉండాలని నేను నమ్ముతాము. ఇందులో అలాంటి ఎమోషన్ ఉంది కాబట్టే.. నా యాక్షన్ సీన్స్‌కి అంత మంచి స్పందన వస్తోంది. ఈ సినిమాలో విజయ్‌కి, నాకు ఎంతో పేరు వచ్చిందో వెంకటేష్‌కి కూడా అంత పేరు వచ్చింది. అద్భుతంగా నటించాడు. షూటింగ్ సమయంలోనే బాగా నటిస్తున్నాడని మేమందరం అనుకున్నాం. ఇప్పుడు ప్రేక్షకులు కూడా అదే మాట చెప్తున్నారు. ఒక కొత్త నటుడికి ఇంత పేరు రావడం మామూలు విషయం కాదు. ఇక విజయ్ గొప్ప నటుడు. సన్నివేశాన్ని కానీ, సంభాషణలను కానీ అతను అర్థం చేసుకొని నటించే తీరు నన్ను ఆశ్చర్యపరిచింది.నాగవంశీ గట్స్ ఉన్న ప్రొడ్యూసర్. ఒక కథను నమ్మి సినిమా చేద్దాం అనుకున్నారంటే.. ఎక్కడా వెనకడుగు వేయరు, ఏ విషయంలోనూ రాజీపడరు. పరిశ్రమలో వంశీ తనకంటూ ప్రత్యేక పంథాను సృష్టించుకున్నారు కాబట్టే.. సితార ఎంటర్టైన్మెంట్స్ ఇంత పెద్ద నిర్మాణ సంస్థగా ఎదిగింది. సినిమాలో శివ పాత్రను గౌతమ్ అద్భుతంగా మలిచారు. ఆ పాత్రలో ఎన్నో లేయర్లు ఉన్నాయి. ప్రేక్షకులు ఆ పాత్రలో ఉన్న ఎమోషన్‌కి కనెక్ట్ అయ్యి ప్రయాణిస్తున్నారు. గౌతమ్ అంత అందమైన రచన వల్లే.. నా పాత్రకు ఇంత పేరు వచ్చింది. ఇక ప్రస్తుతం నేను అరేబియన్ కడలి అనే సిరీస్ చేశాను. అమెజాన్ ప్రైమ్‌లో ఆగస్టు 8 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 'ఫుల్ బాటిల్' అనే సినిమా కూడా విడుదలకు సిద్ధమవుతోంది. వెంకటేష్ మహా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాను. 'ఆరంభం' ఫేమ్ అజయ్ నాగ్‌తోనూ ఓ చిత్రం చేస్తున్నాను. వీటితో పాటు మరో రెండు సినిమాలు ఉన్నాయి' అని తెలిపారు.

# ప్రయోగాలు చేసి విజయాలు సాధించా.. దెబ్బలు కూడా తిన్నా: నాగార్జున



"రజనీ సార్ చెప్పినట్లు ఎప్పుడూ మంచివాళ్లుగానే సినిమాలో నటిస్తే బాగుండదు కదా. 'కూలీ' సినిమాలో సైమన్ పాత్ర నిజంగా హీరోలాంటిది" అని ప్రముఖ సినీ నటుడు నాగార్జున అన్నారు. రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజన్ దర్శకత్వంలో 'కూలీ' చిత్రం రూపొందుతోంది.ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీ-రిలీజ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సినిమా సెట్స్ మీదకు వెళ్లాక బోర్ కొట్టకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు ప్రయోగాత్మక పాత్రలు చేయాలని అన్నారు.'నిన్నే పెళ్లాడతా' సినిమా తర్వాత 'అన్నమయ్య' చేస్తుంటే ఇలాంటి కథతో ఇప్పుడు అవసరమా అని కొంతమంది సూచన చేశారని తెలిపారు. తన కెరీర్‌లో ఎన్నో ప్రయోగాలు చేశానని, అలా చేయడం ద్వారా చాలా దెబ్బలు తిన్నానని, అలాగే విజయాలు కూడా సాధించానని అన్నారు.ఒకరోజు లోకేశ్ కనగరాజన్ తనను కలిసి 'మీరు విలన్‌గా చేస్తానంటే మీకు ఒక కథ చెబుతాను. లేదంటే టీ తాగేసి వెళ్లిపోతాను' అని అన్నారని గుర్తు చేసుకున్నారు. 'ఖైదీ' సినిమా చూశాక ఈ దర్శకుడితో పని చేయాలనుకున్నానని, ఆ బలమైన కోరిక దగ్గర చేసిందని వ్యాఖ్యానించారు.'కూలీ' కథ చెప్పిన తర్వాత తనకు చాలా ఆసక్తిగా అనిపించిందని, ఇందులో సైమన్ పాత్ర హీరోలాంటిదని పేర్కొన్నారు.

# హృతిక్, ఎన్టిఆర్‌ల హ్యాష్‌ట్యాగ్ వార్



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ స్టార్ ఎన్టిఆర్ కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'వార్-2'. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటిస్తుండగా.. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఆగస్టు 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందుకోసం చిత్ర యూనిట్ ప్రమోషన్లు ప్రారంభించారు. అయితే సినిమా హీరోలో హృతిక్, తారక్‌లు తమదైన స్టైల్‌లో సోషల్‌మీడియాలో ప్రమోషన్స్ చేశారు. అది కూడా సోషల్‌మీడియాలోని హ్యాష్‌ట్యాగ్‌ల కోసం.మొదట ఈ సినిమా గురించి హృతిక్ రోషన్ పోస్ట్ పెట్టారు. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్‌ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రతీ పోస్ట్‌కు 'HrithikVSNTR అనే దాన్ని జోడించండి. ఈ ట్యాగ్‌తో నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని పోస్ట్ చేశారు. దీనిపై ఎన్టిఆర్ స్పందిస్తూ.. 'ఆప్‌డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..! NTRvsHrithik అనేది ఉపయోగించుకోవాలని మనం ముందే మాట్లాడుకున్నాం కాదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభం అయ్యేది ఈ విధంగానే కాబట్టి ఇదే వాడాలి' అని తెలిపారు.దీనిపై మళ్లీ హృతిక్ స్పందించారు. 'మీరు చెప్పేది బాగానే ఉంది తారక్. కానీ, హ్యాష్‌మాత్రం నాదే ఉపయోగించాలి. ఈ విషయాన్ని పెద్దది చేయొద్దు' అని పోస్ట్ చేయగా.. 'నేను చెప్పేది బాగుందని మీరే అంటున్నారు కాబట్టి. నేనే గెలిచినట్లు. హృతిక్ సర్' అంటూ రాసుకొచ్చారు. మొత్తానికి వీరిద్దరు తమ సినిమా టైటిల్‌కి తగ్గట్టే సోషల్‌మీడియాలో వార్ చేసుకుంటున్నారని అభిమానులు అంటున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613